బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ బీమా కాపీ అందజేత

తెంగాణ భవన్‌లో ఇన్సూరెన్స్ ఆర్డర్ కాపీని ఇస్తున్న భవన్ ఇన్‌చార్జి చంద్రశేఖర్ రెడ్డి

ముస్తాబాద్, ఫిబ్రవరి 7 : మండలంలోని అవునూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బత్తుల మల్లయ్య గత 6 నెల ల క్రితం ఆక్సిడెంట్‌లో మృతి చెందాడు. బత్తుల మల్లయ్య బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఉన్నందున వారి కుమారుడు బత్తుల నగేశ్‌కు తన తండ్రికి మంజూరైన రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు ఆర్డ ర్ కాపీని తెలంగాణ భవన్ ఇన్‌చార్జి రావుల చంద్ర శేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ముస్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు బీ సురేందర్ రావు, నాయకు లు జక్కుల యాదగిరి పాల్గొన్నారు. బాధి త కుటుంబం తెలంగాణ తొలి ముఖ్యమం త్రికి కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి

వంటను పరిశీలిస్తున్న డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి

బోయినపల్లి, జనవరి 7 : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు భవిష్యత్ బంగారు బాటలు వేసుకోవాలని జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని విలాసాగర్ జడ్పీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ చాలా కీలక మైందని చెప్పారు. ఈ సమయంలో విద్యార్థులు అడ్డ దారిలో వెళ్లకుండా విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా చక్కగా చదవుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అర్థవంతమయ్యేలా సులభ తరంగా విద్యా బోధన చేయాలని సూచించారు. అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణులయ్యేలా విద్యార్థులకు విద్యా బోధన చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం.. మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ధరలు కూడా పెంచి ఇస్తున్నామని, అందుకు పక్కగా మెనూ ప్రకారం భోజనం అందించాలని కోరారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ముస్తాబాద్, జనవరి 7 : పంచాయతీల్లో తాగునీటి సరాఫరా చేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, రూ. 26,500 వేతనం అందించాలని ఎంపీడీవో కార్యాలయంలో నిరసన తెలిపారు. మండలంలోని పంచాయతీలో పని చేస్తున్న గ్రామీణ నీటి సరఫరా సిబ్బందిని 010 క్రింద రెగ్యూలర్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించి రూ. 26, 500 వేతనం అందించాలని కోరుతూ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ ల్లో పని చేస్తున్న సిబ్బంది అధ్యక్షుడు కొండిగారి పోషరాములు, పిల్లి రాజు, అబ్బరవేని లక్ష్మణ్, మీస సుధాకర్, పొన్నాల బాబు, రవీందర్, వవేటి దేవయ్య, దమ్మటి రాజు, అంజయ్య, అరిఫ్, నర్సయ్య ఉన్నారు.

కల్వర్టు తనిఖీ

తనిఖీలు నిర్వహిస్తున్న బాంబ్ స్క్వాడ్

చందుర్తి, జనవరి 7 : మండలంలోని మర్రిగడ్డ గ్రామం నుంచి లింగంపేట అటవీ ప్రాంతంలో ప్రధాన రహదారిలో బాంబు స్క్వాడ్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. ముఖ్యంగా కల్వర్టులు, రోడ్లను తనిఖీ చేశారు. ఈ ప్రాంతంలో బాంబు స్క్వాడ్ తనిఖీలతో ఏం జరిగిందో తెలియక గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందారు. గతంలో 2000 సంవత్సరంలో లింగంపేట అటవీ ప్రాంతంలో వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై మావోయిస్టు నక్సల్స్ పేల్చిన మందు పాతరకు అప్పటి చందుర్తి ఎస్ఐ శ్రీనివాస్ రావు దుర్మరణం చెందగా, పలువురు పోలీసులు గాయపడ్డారు. మళ్లీ ఈ ప్రాంతంలో బాంబు స్క్వాడ్ తనిఖీలు చేస్తుండడంతో ఏం జరిగిందోనని ప్రజలు ఉలిక్కిపడ్డారు. వీఐపీల భద్రతలో భాగంగా కల్వర్టులను తనిఖీలు చేపట్టినట్లు పోలీసు పేర్కొన్నారు.

ఘనంగా గడ్డం తిరుపతిరెడ్డి వర్ధంతి

చందుర్తి, జనవరి 7 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గడ్డం తిరుపతిరెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని బండపల్లి గ్రామంలోని ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గడ్డం తిరుపతిరెడ్డి నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి రజాకార్లను ఎదిరించి స్వతంత్ర్య పోరాటంలో ముందు నిలిచారని, వారి సేవలను కొనియాడారు. నేటి తరం యువకులు గడ్డం తిరుపతిరెడ్డి లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ,సమాజ శ్రేయస్సు కు కృషి చేయాలన్నారు. ఇక్కడ తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు బద్ధం మల్లారెడ్డి, సునంద మాజీ ఎంపీటీసీ గడ్డం రణధీర్ రెడ్డి పుష్పలత, గడ్డం దామోదర్ రెడ్డి నాయకులు మల్యాల నర్సయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కుమ్మరి స్వామి, నాగరాజు, లచ్చిరెడ్డి ఉన్నారు.

కళాజాత ప్రదర్శన

కళాజాతాప్రదర్శన నిర్వహిస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులు

సిరిసిల్ల టౌన్, జనవరి 7 : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని 6వ వార్డులో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు అవుతాయని, జాతీయ భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుండ్లపల్లి రామానుజం, ఎకమడల శ్రీధర్‌రెడ్డి, గుండ్లపల్లి గౌతం, తదితరులున్నారు.

ప్రజాప్రభుత్వంలో ప్రజందరికీ న్యాయం చేస్తాం

వేములవాడ రూరల్, జనవరి 7 : ప్రజాప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం చేస్తామని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అనుపురం గ్రామంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మండలంలోని 33 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు 21 మందికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజుతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ముస్తాబాద్, జనవరి 7 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగవారం స్థానిక మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ) వద్ద మండల విద్యాధికారి రాజిరెడ్డి చేతుల మీదుగా నూతన ఆంగ్ల సంవత్సరం 2025కు సంబంధించిన టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ఓలాద్రి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుగా హామీ ఇచ్చేలా సీపీఎఫ్‌ను రద్దుచేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దరిపల్లి శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు చల్లా రాజిరెడ్డి ,సద్ది భాస్కర్, దరిపల్లి వెంకటయ్య, ప్రభాకర్ రెడ్డి, ఆరేటి బాలరాజు, మహేశ్ పాల్గొన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం రూ.15వేలు ఇవ్వాలి

- ఎన్నికల ముందు ఒక మాట
- రైతు భరోసా 12వేలపై బీఆర్ఎస్ నిరసన..

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ, జనవరి 7: అధికారంలోకి రాకముందు రైతులకు ఇచ్చిన రైతు భరోసా హామీ ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను రూ.12 వేలు ఇస్తామని ప్రకటించడానికి నిరసిస్తూ బీఆర్ఎస్ నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా వేములవాడ పట్టణం, వేములవాడ రూరల్ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్‌లో అర్ధనగ్నంగా ప్రదర్శన చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఎకరానికి రైతు భరోసా రూ. 15 వేలు ఇస్తామని అధికారంలోకి వచ్చాక, ఏడాది తర్వాత రూ. 12 వేలు ప్రకటించడం రైతులను మోసం చేసినట్టేనన్నారు. భరోసా కూడా ఏడాది పాటు ఎగ్గొట్టి ఇప్పుడు 3 వేలు తగ్గించి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ హామీని కూడా నిలబెట్టకోగా రైతులను ప్రభుత్వం ఆగం చేసిందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శనతో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, రూరల్ మండలాధ్యాక్షుడు గొస్కుల రవి, కౌన్సిలర్లు విజయ్, నరాల శేఖర్, మహేశ్, నాయకులు రాజు, గడ్డం హన్మాండ్లు, అంజనీకుమార్, గన్నమనేని రామరావు, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఏశ తిరుపతి, కటకం మల్లేశం, తిరుపతి, బాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, తిరుపతి, బాల్ రెడ్డి, శ్రీనివాస్, అంజాద్‌పాషా, బత్తుల దేవరాజు, యామ తిరుపతి పాల్గొన్నారు.

ఎకరాకు రూ.17500 బాకీ పడ్డారు

మాట్లాడుతూన్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

వేములవాడ రూరల్, జనవరి 7: తెలంగాణలోని ప్రతి రైతుకు రూ.17500 బాకీ పడ్డారని, ప్రతి ఎకరాకు రూ.1500 రైతు బంధు ఇవ్వాలని, లేకుంటే ధర్నాలు చేస్తామని బీఆర్ఎస్ యువజన నాయకులు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చెబుతున్న ఆరు గ్యారెంటీలు ఆమలుకు నోచుకోలేదని, రైతుబంధు పేరు మార్చిన రైతులకు న్యాయం చేయలేదన్నారు. ప్రతి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి రూ.12 వేలు ఇస్తామని రైతులను మోసం చేశారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు పసుల అంజి బాబు, పొన్నం మహేశ్, ఈ సంపెల్లి సంతోష్, గుడిసే అరుణ్, చెరుకు వంశీరెడ్డి, నేదూరి సంతోష్, రవి, దేవరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో మరో బీఆర్ఎస్ నేత అరెస్టు

సిరిసిల్ల రూరల్, జనవరి 7 : సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతల అరెస్టు కొనసాగుతుంది. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్నారంటూ అధికారుల ఫిర్యాదు మేరకు.. నేరెళ్ల సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ నేత కొడూరు భాస్కర్ గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీ సుకున్నారు. మండేపల్లి శివారులో 20 గుంటలు భూమి కజ్జా చేశారంటూ ఇన్‌చార్జి తహసీల్దార్ జయంతికుమార్ ఫిర్యాదుతో కోడూరు భాస్కర్‌గౌడ్‌పై కేసు నమోదు చేశారు. ఈ మేరకు మంగళవారం ఉదయాన్నే కొడూరు భాస్కర్ గౌడ్‌ను తీసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. కాగా, ఈ కేసులో అప్పటి తహసీల్దార్ అంజన్నతో పాటు రెవెన్యూ అధికారులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పొలంలో గుండె పోటుతో రైతు మృతి

కోనరావుపేట, జనవరి 7 : మండల కేంద్రానికి చెందిన దొబ్బల గంగారాం (57) వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న తరుణంలో గుండెపోటు వచ్చి మృతిచెందాడు. రోజు వారీగా తన పంట పొలంలో పనికి వెళ్లి పనిచేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. గమనించిన స్థానికులు హుటాహుటిన దవాఖానకు తరలించగా, మార్గ మధ్యంలోనే మృతిచెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉన్నట్టుండి హటాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ ఫ్లెక్సీని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

గంభీరావుపేట, జనవరి 7: మండల కేంద్రంలోని మంగళవారం రాత్రి ఎమ్మార్పీఎస్ నేతలు తెలంగాణ అమర వీరుల స్థూపం ప్రధాన రోడ్డుపై ధర్నా చేశారు. గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌కు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మంద కృష్ణ మాదిగ ఫొటోతో కూడిన ఫ్లెక్సీని నేతలు ఏర్పాటు చేశారు. అట్టి ఫ్లెక్సీను ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నేతలు రోడ్డుపై ధర్నాకు దిగారు. దుండగులను గుర్తించి చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో నేతలు బర్కుటం తిరపతి, ఎర్రోల్ల శంకర్, ఇరిగి సందీప్, శ్రీహరి, నరేశ్‌వర్మ, భీంరావు, చంద్రం, బాలరాజు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ముస్తాబాద్, జనవరి 7 : కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. మంగళవారం మండలంలోని నామాపురం మోడల్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. 82 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. పిల్లలు వారి ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులను నిత్యం ఉపాధ్యాయులు గమనిస్తూ వారిలో నీరసంతో పాటు ఎలాంటి జలుబు దగ్గు జ్వరం ఉన్న వైద్యులను సంప్రదించాలని కోరారు. పోతుగల్ పీహెచ్‌సీ వైద్యాధికారి అఫ్రిజా వైద్య సిబ్బంది, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో బీవోసీ సమావేశం

వేములవాడ రూరల్, జనవరి 7: పట్టణంలోని శాత్రాజుపల్లి రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ టెక్నాలజీ కోర్సుకు సంబంధించిన బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్ఐఎఫ్‌టీ యూనివర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అవినాష్, ప్రొఫెసర్ అన్నాజీశర్మ, శాతావాహన యూనివర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎన్‌వీ రంగ ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం కళాశాలలో ఫ్యాషన్ టెక్నాలజీపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ సుమలత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

కోనరావుపేట, జనవరి 7 : రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని ఏడీఏ రామరావు అన్నారు. నిజామాబాద్ రైతు వేదికలో డివిజన్ స్థాయి డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు అందించి వారికి రశీదు ఇవ్వాలని సూచించారు. అనుమతి లేని మందులను విక్రయించకూడదని పేర్కొన్నారు. రికార్డుల నమోదు సరిగ్గా చేయాలని, నోటీస్‌బోర్డుపై ధరల పట్టికను రాసి ఉంచాలని సూచించారు. ఇక్కడ ఏఈ సందీప్, ఏవోలు, ఏఈవోలు, డీలర్లు ఉన్నారు.

నిజామాబాద్ రైతు వేదికలో మాట్లాడుతున్న ఏడీఏ రామరావు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- విద్యాలయాల ఆవరణలో స్వచ్ఛత పనులు చేపట్టాలి
- ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులతో వీసీ ద్వారా సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, జనవరి 7 : ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. స్వచ్ఛత, పరిశుభ్రత తదితర అంశాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నిత్యం ఉదయం 9 గంటలకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామంలో ఎక్కడా నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, మురుగు కాల్వ లేని చోట కమ్యూనిటీ సోక్ ఫిట్ నిర్మించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. జిల్లాలోని పంచాయతీల్లో ఇంటి ఇతర పన్నులు 100 శాతం వసూలు చేయాలని ఆదేశించారు.

విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాలయాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, డీఎల్పీవో నరేశ్, ఎస్పీఎం సురేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

కలెక్టరేట్, జనవరి 7 : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సందీప్‌కు మార్ ఝా అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్‌అండ్‌బీ రోడ్లు, పంచాయతీ రోడ్ల వద్ద ఉన్న, మున్సిపాలిటీ పరిధిలోని ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని, రోడ్లమీద వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో నిర్వహించే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు,స్పీడ్ కంట్రోల్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా ప్రమాద నివారణ చర్యలు సూచించే గోడ ప్రతులు, పోస్టర్లను ఆవిష్కరించినారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్ అండ్ బీ, ఈఈ వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్లు, లావణ్య, అన్వేశ్, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల జ్యోతితో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రభుత్వ సదుపాయాలను త్వరలో అందిస్తాం

ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్/ సిరిసిల్ల రూరల్, జనవరి 7: జనజీవన స్రవంతిలో కలిసిన మాజీలకు ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలు త్వరలో వచ్చేలా కృషి చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం 'పోరు కన్నా ఊరు మిన్నా–మన ఊరికి తిరిగి రండి' అనే కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఇటీవల సరెండర్ అయిన నేరెళ్ల జ్యోతి అలియాస్ జ్యోతక్కతో కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించి, మాట్లాడారు. ప్రభుత్వం అందించే పునరావాసం, ఇతర సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇతర సదుపాయాలను కూడా అధికారులను కలిసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లికి చెందిన యూజీ కడారి సత్యనారాయణ అలియాస్ కోస అలియాస్ సాడు కుటుంబ సభ్యులను కలిసి పండ్లు అందజేశారు. సత్యనారాయణ జనజీవన స్రవంతిలో కలిసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కల్పించే పునరావస సదుపాయలపై వివరించారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో రజిత కూతురుకు నగదును అందజేస్తున్న రజక యూత్ సభ్యులు

పేద కుటుంబానికి దాతల చేయూత

- రజక యూత్ రూ. 30 వేలు అందజేత
- నమస్తే కథనానికి స్పందన

కోనరావుపేట, జనవరి 7 : మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన లోకుర్తి రజిత క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స కోసం దాతలు సాయం అందించాలని వేడుకుంటూ 'నమస్తే తెలంగాణ'లో 'పేద కుటుంబానికి పెద్ద కష్టం' అనే శీర్షిక ప్రచురితమైంది. దీంతో పలువురు దాతలు మానవతా దృక్పథంతో స్పందించి ఫోన్ పే, బ్యాంక్ ఖాతా ద్వారా చేయూతనందించారు. ప్రధానంగా గ్రామానికి చెందిన రజక యూత్ సభ్యులు రూ.30 వేలు, అదే విధంగా చెన్నమనేని రాజేశ్వర్‌రావు రూ.10 వేలతో పాటు పలువురు దాతలు తమకు తోచిన విధంగా సాయం అందించారు. దీంతో రజిత కూతుళ్లు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని కూతుళ్లు వినీల, వినిత కోరుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు

ఇల్లంతకుంట రూరల్, జనవరి 7 : మండలంలోని పొత్తూరు బిక్కవాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో పాటు అక్రమంగా ఇసుక తరలిస్తున్న మండలంలోని వెల్జిపూర్‌కు చెందిన సోనవేని నాగరాజు అనే వ్యక్తిని, అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

నగల దొంగ పట్టివేత

- అంతర్రాష్ట్ర దొంగ గుర్తింపు
- మూడు నెలల్లో చేధింపు
- ఏడాది జైలుశిక్ష, జరిమానా

ఎల్లారెడ్డిపేట, జనవరి 7 : గొల్లపల్లిలో నగలు, నగదు చోరీ చేసిన మహారాష్ట్రకు చెందిన అంతర్రాష్ట్ర దొంగను పట్టుకుని మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ బీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సీఐ అందించిన వివరాలిలా ఉన్నాయి.. గతేడాది అక్టోబర్ 8న గొల్లపల్లికి చెందిన పిల్లి రణధీర్ ఇంటికి, గేటుకు తాళం వేసి పొరుగూరికి వెళ్లాడు. అదే రోజు సాయంత్రం గేటు తాళం పగులగొట్టి ఉండగా, పక్కింటి వారు రణధీర్‌కు ఫోన్ చేసి, జరిగిన ఘటనను తెలిపింది. వెంటనే ఇంటికి చేరుకున్న రణధీర్, కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లి చూడగా, బీరువాలో దాచిన రూ.2 లక్షల నగదు, తులం బంగారు ఆభరణాలు చోరీ చేశారని గుర్తించి, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేసిన ఎస్ఐ రమాకాంత్, పోలీస్ బృందం మహారాష్ట్రలోని పర్భణీకి చెందిన షేక్ ఖయ్యూంగా గుర్తించి అరెస్టు చేశారు. దీనిపై సీఎంఎస్ ఎస్ఐ రవీందర్‌నాయుడు ముందు ఖయ్యూం తానే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నందున న్యాయమూర్తి కే సృజన ఆయనకు ఏడా జైలుశిక్షతో పాటు రూ. 2 వందల జరిమానా విధించినట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

ఆదర్శ పాఠశాల